క్లుప్తంగా

ఆదిత్యుని సన్నిధిలో పాతపట్నం ఎమ్మెల్యే



రెడ్డి శాంతికి ప్రసాదాలు అందజేస్తున్న మండవిల్లి రవి

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం దర్శించుకున్నారు. ఈమెకు ఆలయ పాలకమండలి సభ్యులు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గ ప్రజల కోసం మరోసారి సేవ చేసే అవకాశం కలిగించేలా స్వామికి మొక్కుకున్నానని చెప్పారు. కార్యక్రమంలో మండవిల్లి రవి, లుకలాపు గోవిందరావు, ద్వారపు అజిత్ కుమార్, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చండీయాగం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని సంతోషిమాత దేవాలయంలో చండీయాగ సహిత సహస్ర ఘటాభిషేకం, పంచాయతన యాగ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, క్షీరాభిషేకం, చండీ పారాయణలు, రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం, 13 పట్టు చీరలతో సుగంధ ద్రవ్యాలతో చండీహోమం, లక్ష్మీగణపతి మూల మంత్ర సంతోషిమాత పరివార దేవతలకు పూజలు జరిగాయి. సాయంత్రం షిరిడీసాయి భక్తి రంజని వారిచే భక్తి సంగీత విభావరి ఏర్పాటు చేశారు.

నీటి విలువ గుర్తించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అమ్మాజీరావు

గార: ప్రతిఒక్కరూ నీటి విలువను తెలుసుకోవాలని, నీరు లేకపోతే మనతో పాటు జీవరాశుల మనుగడ లేదని ఆర్‌డబ్ల్యూఎస్ ఐఈసీ కె.అమ్మాజీరావు అన్నారు. శుక్రవారం దీపావళి జంక్షన్ వద్ద ఉన్న సాందీపని విద్యాలయంలో నీటి వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చాలా దేశాల్లో నీటి కొరత ఉందని, ఇప్పటికే మంచినీటిని అధిక ధరలకు కొనే పరిస్థితి నెలకొందన్నారు. నీటిని వృథా చేయరాదన్నారు. వర్షపునీరును ఇంకుడుగుంతల ద్వారా మరలా భూమిలోకి పంపించాలన్నారు. ప్రతి రోజూ కనీసం మూడు లీటర్లు మంచి నీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొలివి వెంకటరమణమూర్తి, కరస్పాండెంట్ అంబటి చక్రధరరావు, ఐఈసీ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం



ప్రదీప్‌కు డాక్టరేట్ ప్రదానం చేస్తున్న వీసీ రజని

ఎచ్చెర్ల క్యాంపస్/శ్రీకాకుళం న్యూకాలనీ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో బయోటెక్నాలజీ విభాగంలో ఎం.ప్రదీప్ పీహెచ్‌డీ చేశారు. ఈయకు డాక్టరేట్ డిగ్రీని వీసీ కేఆర్ రజిని, రిజిస్ట్రార్ పి.సుజాత శుక్రవారం అందజేశారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న ప్రదీప్.. బయోటెక్నాలజీ ప్రొఫెసర్ పి.సుజాత గైడ్‌గా డాక్టరేట్ చేశారు.

సక్రమంగా ఎన్నికల విధులు

జి.సిగడాం:ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని మండల రిటర్నింగ్ ఎన్నికల అధికారి ఆర్.ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక కార్యాలయంలో సెక్టార్, బూత్ లెవెల్ అధికారులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నియామవళి అమలుపై గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలని సూచించారు. మండలంలోని ఒకటి నుంచి 63 పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రవాణా సౌకర్యం, మౌలిక సదుపాయాలపై దృష్టిసారించాలన్నారు. గ్రామ స్థాయి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత కార్యాలయానికి అందించాలన్నారు. సమావేశంలో సెక్టార్ అధికారులు అరసాడ రవి, డాక్టర్ అన్నా శామ్యూల్ లెంక, యర్రా శారద, శ్రీవల్లి, ముఖ్లు శ్రీనివాసరావు, జి.తిరుపతిరావు, మహాదాసుల రమేష్ ఉన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైడి నాగభూషణరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను శుక్రవారం శ్రీకాకుళంలోని ఇందిరావిజ్ఞానభవన్‌లో విడుదల చేశారు. రైతు రుణమాఫీ, పేదలకు ఇళ్లు, ఉచిత విద్య, రూ.4వేలు పెన్షన్ తదితర హామీలు అమలు చేస్తామని నాయకులు తెలిపారు.

ఇంటర్‌లో మెరిశారు..

- మెరుగైన ఫలితాలు సాధించిన కేజీబీవీ, ప్రభుత్వ కళాశాలలు



కొన్ని శ్రావణి



డి.ప్రవల్లిక



జి.రూన్సీ



జి మీనాక్షి

ఎచ్చెర్ల: ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో పలువురు విద్యార్థులు మెరుగైన మార్కులతో ప్రతిభ కనబర్చారు. కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంచి ఉత్తీర్ణతను సాధించాయి.

లావేరు మండలం మురపాక గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 89 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రథమ సంవత్సరంలో 36 మందికి 34 మంది, ద్వితీయ సంవత్సరంలో 37 మందికి 32 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు జి.మీనాక్షి 415, జి.సాయి 410, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో వెయ్యికి కొన్ని శ్రావణి 936, దున్న ప్రవల్లిక 919, గురుగుబెల్లి రూన్సి 908 మార్కులను సాధించారు.



జి.సాయి



మేఘనాథ్



అర్చన



రమణి



వసంత



తనూజా



సంధ్య

జి.సిగడాం: జి.సిగడాం మోడల్ పాఠశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో డి.మేఘనాథ్ 949, ఎం.బాలాకుమారి 914, కె.పూజిత 926, సింహాద్రి అర్చన 902, బైపీసీ విభాగంలో వైవీ రమణి 943, సీఈసీలో కె.వసంత 932 మార్కులు సాధించారు. మొదటి బైపీసీలో ఎన్.హారిక 400, ఎంపీసీలో ఆబోతుల సంధ్య 442 మార్కులు సాధించారు. అలాగే స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం.తనుజా 926 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నాశామ్యేల్ లంక, కేజీబీవీ ఎస్‌వో ఉషారత్నంకుమారి, సిబ్బంది అభినందించారు.

73 మంది ఉత్తీర్ణత



జె.ముకుంద

ఎచ్చెర్ల క్యాంపస్: దుప్పలవలస డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 74 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 73 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జె.ముకుంద 955 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియెట్‌లో 58 మందికి 50 మంది ఉత్తీర్ణత సాధించారు. పిన్సిపాల్ డి.దేవేంద్రరావు విద్యార్థులను అభినందించారు.

శ్రీకాకుళం రూరల్: సింగుపురం కేజీబీవీకి చెందిన బెవర హేమలత సెకెండియర్ ఎంపీసీలో 973 మార్కులు సాధించిందని ప్రిన్సిపాల్ జె.లలిత తెలిపారు. సెకెండియర్‌లో మొత్తం 22 మందికి గాను 18 మంది, ఫస్టియర్‌లో 29 మందికి గాను 16 మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. పెదపాడులోని అంబేడ్కర్ గురుకులంలో సెకెండియర్‌లో 58 మందికి గాను 40 మంది, ఫస్టియర్‌లో 58 మందికి గాను 41 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. బైపీసీలో ఎన్.సకీనా 954 మార్కులు, ఎంపీసీలో సీహెచ్ కీర్తి 899 మార్కులు సాధించినట్లు చెప్పారు.

సత్తాచాటిన విద్యార్థులు



కె. సుజాత(980)



ఎస్.దివ్య (458)



జి.సింహాచలం (916)



గొర్లె లావణ్య(912)

రణస్థలం: రణస్థలంలోని అదర్శ పాఠశాలలోని ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె.సుజాత- 980, మొదటి సంత్సరంలో ఎంపీసీలో ఎస్.దివ్య- 458 మార్కులు సాధించారు. రణస్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో హెచ్‌ఈసీలో జి. సింహాచలం- 916, గొర్లె లావణ్య 912 మార్కులు సాధించారు.

కేజీవీబీలో 96 శాతం ఉత్తీర్ణత



బి.షాలిని, బైపీసీ (440)



పరపతి స్వాతి (963)

గార : శాలిహుండం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 36 మంది విద్యార్థినులకు గాను 33 మంది ఉత్తీర్ణులయ్యారు. బి.షాలిని బైపీసీలో 440 మార్కులకు 400 మార్కులు సాధించింది. జిల్లా కేజీబీవీల్లో ఇంటర్ బైపీసీ అంశంలో ఈమె జిల్లా టాపర్‌గా నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో 38 మందికి 29 మంది పాసయ్యారు. పరపతి స్వాతి వెయ్యి మార్కులకు 963 మార్కులు సాధించింది.

ప్రైవేటు కాలేజీల జోరు

శ్రీకాకుళం న్యూకాలనీ: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో శ్రీకాకుళం నగరంలోకి పలు కళాశాలలుకు చెందిన విద్యార్థులు జోరు కనబర్చారు. శ్రీకాకుళంలోని శ్రీచైతన్య విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పూర్తి హవా కనబర్చారని విద్యాసంస్థల డీన్ కె.మురళీధర్, ఏజీఎం నర్సునాయుడు తెలిపారు. శ్రీకాకుళం నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు సత్తాచాటారని డీఎన్ మణికుమార్, ప్రిన్సిపాల్ పి.ప్రసన్నకుమార్, ఏజీఎం తిరుపతిరావు, గంగయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారంపేట సమీపంలో ఉన్న చక్రధర్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలతో రాణించారని చైర్మన్ యాళ్ల చక్రధరరావు తెలిపారు. శాంతినికేతన్ జూనియర్ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించారని డైరెక్టర్ సురంగి మోహనరావు, కొర్ను ప్రతాప్ తెలిపారు. శ్రీకాకుళంలోని చైతన్య సహకార జూనియర్ కళాశాల విద్యార్థులు అదుర్స్ అనిపించేలా ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ జామి భీమశంకరరావు, డైరెక్టర్లు రౌతు శ్రీనివాస్, వీటీ నాయుడు, సంపత్‌కుమార్, కిరణ్ ఆనందం వ్యక్తంచేశారు.

శ్రీకాకుళం న్యూకాలనీ : శ్రీకాకుళం ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో చదువుతున్న బీసీ హాస్టల్ విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటారు. వసతిగృహం-4లో చదువుతున్న 11మందికి 400కు పైగా మార్కులు వచ్చాయి. చిన్నంశెట్టి జ్యోతి ఎంఎల్‌టీ గ్రూపులో 491/500, కోన గంగమ్మ 485/500 సత్తాచాటారు. సెకండియర్ ఫలితాల్లో పల్లి విజయలక్ష్మి ఎంపీసీలో 980 మార్కులు సాధించింది. 900కి పైగా ఆరుగురికి రాగా పది మందికి 800 మార్కులకు పైగా వచ్చాయి. వీరిని డీబీసీడబ్ల్యూఓ అనురాధ, ఏబీసీడబ్ల్యూఓ ఎల్.అప్పారావు, వార్డెన్ లలిత అభినందించారు.

- శ్రీకాకుళం బాలుర జూనియర్ కళాశాల విద్యార్థిని జి.లక్ష్మణ్‌కు ఎంపీసీలో 953, జూనియర్ గర్ల్స్ కాలేజీలో చదువుతున్న జి.లహరి 976మార్కులు సాధించారు. వీరిని ఆర్ఐఓ ప్రగఢ దుర్గారావు, ప్రిన్సిపాల్స్ దుర్గారావు, మొదలవలస కృష్ణవేణిలు అభినందించారు.



జి.లక్ష్మణ్ (ఎంపీసీ 953)



జి.లహరి (ఎంపీసీ 976)

చంద్రబాబు మాయలో పడవద్దు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కిరణ్, ఎంపీ చంద్రశేఖర్



జి.సిగడాం: ఉల్లివలసలో మాట్లడుతున్న గొర్లె కిరణ్‌కుమార్, బెల్లాన చంద్రశేఖర్



జి.సిగడాం: డి.ఆర్.వలసలో మాట్లాడుతున్న గొర్లె కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల: వేతనదారులతో మాట్లాడుతున్న గొర్లె పరిమళ



ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన గజలక్ష్మి



శ్రీకాకుళం రూరల్ : అలికాంలో ఉపాధి వేతనదారులతో యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



రణస్థలం: తిరుపతిపాలెంలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న బెల్లాన చంద్రశేఖర్

జి.సిగడాం: చంద్రబాబు మాయలో పడవద్దని ఎచ్చెర్ల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్‌కుమార్, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ కోరారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ప్రజలకు ఏం మంచి చేశారని ప్రశ్నించారు. మండలంలోని డి.ఆర్.వలస, ఉల్లివలస గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్‌లు కుమరాపు శాంతమ్మ, చందక సతీష్, ఎంపీటీసీలు కుమరాపు రమేష్ నాయుడు, శ్రీనివాసరావు,కుమారి, రాష్ట్ర డైరెక్టర్ మామిడి బలరాం, ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, ఏపీజీసీఎస్ డోల వెంకటరమణ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పీఏసీఎస్ చైర్మన్లు ప్రకాశరావు, సన్యాసిరావు, నాయకులు పిల్లల శివకుమార్, కుమరాపు రామ్మూర్తినాయుడు, అదిత్య వర్మరాజు, సోమినాయుడు ఉన్నారు.

అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

ఎచ్చెర్ల: ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ పరిమళ కోరారు. లావేరు మండలంలోని లక్ష్మీపురం, తామాడ, బుడతవలస, గుమడాం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచారానికి వెళ్తున్న సమయంలో ఉపాధి వేతనదారులతో మాట్లాడి వారి యోగాక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజీనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షులు బూరాడ చిన్నారావు, వైస్ ఎంపీపీలు లుకలాపు శ్రీను, అలుపన రమణమ్మ, బొంతు సూర్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టంకట్టండి

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కట్టాలని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. కమ్మసిగడాం, తిరుపతిపాలెం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన ప్రజలతో మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు చేరువయ్యావన్నారు. పొరపాటున టీడీపీ, బీజేపీ అధికారంలోకి వస్తే వలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తారని, అలాగే అవ్వాతాతలు పింఛన్ కోసం మండుటెండల్లో పడిగాపులు కాసే రోజులు మరలా వస్తాయని చెప్పారు. ఇలాంటి కష్టాలకు అవకాశం లేకుండా అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ నాయకుడు లంకలపల్లి ప్రసాద్, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల మాటలు నమ్మవద్దు

శ్రీకాకుళం రూరల్: తెలుగుదేశం పార్టీ నాయకుల మాయమాటలు నమ్మవద్దని, ఈసారి కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని మంత్రి ధర్మాన ప్రసాధరావు సతీమణి గజలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం బైరినాగులపేట, రోణంకి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఎన్నికల హామీలన్నీ అమలు చేశాం

గార: ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశామని ధైర్యంగా చెప్పగలుగుతున్నామని, మీకు మేలు జరిగింది అనుకుంటే ఈసారి ఎన్నికల్లో మారోసారి ఫ్యాను గుర్తుపై ఓటువేసి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం శ్రీకూర్మం పంచాయతీ సెగిడిపేటలో ఉపాధి హామీ వేతనదారులను కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, బరాటం నాగేశ్వరరావు, గోరు అనిత, పార్టీ కన్వీనర్ పీస గోపి, అంధవరపు బాలకృష్ణమూర్తి, బరాటం నాగరాజు, ముంజేటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీనే గెలిపించండి

శ్రీకాకుళం రూరల్ : ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మంత్రి ధర్మాన ప్రసాదరావును గెలిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం అలికాంలో ఉపాధి వేతనదారులను కలిసి ప్రచారం నిర్వహించారు. సంక్షేమా పథకాలు కావాలన్నా, పేదల కుటుంబాలకు మేలు జరగాలన్నా జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా మళ్లీ గెలిపించాలన్నారు. మోసపూరిత టీడీపీకి ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

జి.సిగడాం: మండలంలో టంకాలదిగ్గివలస, మెట్టవలస గ్రామాలకు చెందిన 25 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో కె.వెంకన్నబాబుకు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌వో కీర్తి గౌరీశంకరరావు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు తామంతా సైనికుల్లా పని చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు టంకాల రామకృష్ణ, టంకాల సత్యన్నారాయణ ఉన్నారు.

ఎచ్చెర్ల/రణస్థలం: లావేరు మండలం కేశవరాయునిపాలెం గ్రామానికి చెందిన 15 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. ప్రజలకు మరింతగా చేరువై ముఖ్యమంత్రిగా వై జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా కిరణ్ విజయానికి తమవంతు కృషి చేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు యాగాటి ఆదినారాయణ, అలుపన నారాయణరెడ్డి ఉన్నారు. చిల్లపేటరాజాం గ్రామ వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ.. క్రియాశీలకంగా పని చేసి గొర్లె కిరణ్‌కుమార్‌ను గెలిపించుకుంటామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అరసవల్లి: 33/11 కె.వి.పాత్రునివలస (టిడ్కో) విద్యుత్ ఉప కేంద్రానికి కొత్తగా 11 కె.వి.విద్యుత్ లైన్లను వేస్తున్న నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు టిడ్కో కాలనీ, పాత్రునివలస, సాయి డెంటల్ కాలేజి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ బయ్యన్నాయుడు, డి-2 ఏఈ సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే పరామర్శ



బాజ్జీనాయుడుని పరామర్శిస్తున్న కిరణ్‌కుమార్

జి.సిగడాం: నిద్దాం మాజీ సర్పంచ్ పైల వెంకటవరహాల బాజ్జీనాయుడు కాలుకు గాయాలతో బాధపడుతున్నారు. దీంతో ఆయన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శుక్రవారం రాత్రి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. లావేరు పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, వైఎస్సార్ సీపీ నాయకుడు మీసాల రాంబాబు ఉన్నారు.

శ్రీనివాసరావుకు పురస్కారం

శ్రీకాకుళం కల్చరల్: పట్టణానికి చెందిన కవి కిల్లాన శ్రీనివాసరావును విశాఖలో దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ అనుబంధ సంస్థ విశాఖ రత్న కళాపరిషత్ వారు జాతీయ రత్న ఉగాది పురస్కారంతో సత్కరించారు. విశాఖలోని పౌరగ్రంథాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.





శ్రీకాకుళం నగరంలోని ఆనందమయి ఫంక్షన్‌హాల్‌లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వై.వి.సుబ్బారెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

- శ్రీకాకుళం పీఎన్ కాలనీ